


శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్          ఎడిటర్ : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 06

సంచిక : 04

## నేపథ్యం:

**అంతః శౌచము - చిత్త శుద్ధి**

ఆశ్వయుజ పౌర్ణమి

October 10, 2022


| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | ఈ సత్సంగం లో శ్రీ సార్ అంతరంగికపూజ, బాహ్యపూజ ల వ్యత్యాసాన్ని తెలిపి, స్వామి కోరే అంతః భక్తి, పూజ చేయటం పై శ్రద్ద వహించి సద్గురువు పై మనస్సు ఎంత నిలుపుతున్నామో చూసుకుంటూ (భావ శుద్ది చేసుకుంటూ) సద్గురు మార్గంలో సాగమంటున్నారు. http://saimastersevatrust.org/Speeches/0026.%20Inner%20Worship.mp3 |


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

రాగ ద్వేష వియుక్తేస్తు విషయాన్ ఇంద్రియైశ్చరన్


ఆత్మ వత్మ్యైర్విధేయాత్మ - ప్రసాద మధిగచ్ఛతి




సద్గురు శ్రీ  సుబ్బరామయ్య మహారాజ్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

# విషయ సూచిక



| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 4 |
| 2 | భక్తుల అనుభవాలు | 11 |
| 3 | సార్ సత్సంగం ( డైరి విషయాలు) | 15 |
| 4 | సార్ లెటర్లు | 18 |
| 5 | నిత్య సత్యులు శ్రీ సార్ | 29 |


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

[redacted]

# సంపాదకీయం

ఓం శ్రీ సాయిరాం


అంతఃశౌచమును యోగసూత్రములు ఇట్లు వివరించినవి:—

"మైత్రీకరుణాముదితోపేక్షాణాం సుఖదుఃఖపుణ్యాపుణ్యవిషయాణాం భావనాతః చిత్తప్రసాదనమ్ ॥

"సుఖముగానున్న వారితో మైత్రి, దుఃఖించుచున్న వారియందు దయ, పుణ్యములు చేయువానిని హర్షించుట, పాపములు చేయువానికి దూరముగా నుండుట- వీనిచే చిత్తశుద్ధి కలుగును."

పై వాక్యాలు శ్రీ ప్రకాశానంద స్వామి వారు "వార్తాలాపము" లో ఉటంకించారు. చిత్త శుద్ధి కలుగుటనే అంతఃశౌచము గా తెలుపుతూ అంతః శౌచము, చిత్త శుద్ధికి చక్కని మార్గము తెలిపారు. మైత్రి, కరుణ, పాపభీతి, పుణ్య ప్రీతి కలిగి మసలుకోవటము చిత్త శుద్ధికి ఆచరణ యోగ్యమైన మార్గముగా తెలుపుతున్నారు.

**అంతః శౌచమే భక్తియోగ లక్షణాలుగా ఈ భగవత్ గీత పద్యము తెలుపుతోంది.**

అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవచ |

నిర్మమో నిరహంకారః సమదుఃఖ సుఖః క్షమీ||

వివరణ: ఏ భక్తులైతే, సమస్త ప్రాణుల పట్ల ద్వేషభావన లేకుండా, మైత్రితో/స్నేహపూరితముగా, కారుణ్యముతో ఉంటారో, ఆస్తి/ధనము పై మమకార/ఆసక్తి రహితముగా ఉంటారో, మరియు అహంకారము లేకుండా, సుఖ-దుఃఖముల రెండింటి యందు ఒకే విధంగా ఉంటారో, మరియు సర్వదా క్షమించే మనస్సుతో ఉంటారో, వారు నాకు చాలా ప్రియమైన వారు.

భగవత్ ప్రేమ-భక్తితో ఇట్టి ఆచరణ సహజసిద్ధం చేసుకోమని మనకు సూచన.

**అయితే అంతః శౌచమునకు కొలబద్ద ఏది ?**
**అంతః శౌచము సాధించడం వల్ల కలిగే మార్పు ఏమిటి ? మేలు ఏమి ?**

అనేవి ఈ క్రింది శ్లోకము తెలుపుతోంది:


సంతుష్టః సతతం యోగీ యతాత్మా దృఢనిశ్చయః|

మయ్యర్పిత మనోబుద్ధిర్యోమద్భక్తః స మే ప్రియః||


వివరణ: వారు ఎల్లప్పుడూ తృప్తితో, భక్తితో నాతోనే ఏకమై, ఆత్మ-నిగ్రహంతో, ధృఢ సంకల్పంతో మరియు మనోబుద్ధులను నాకే అర్పించి ఉంటారు. వారు నాకు చాలా ప్రియమైన వారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

దీనినే చిత్త శుద్ధి - భావ శుద్ధి అని శ్రీ సార్ - మాస్టారి సంవాదములలో తెలుపుతారు. "భావశుద్ధి - చిత్తశుద్ధి" కలుగుటకు, "శ్రీ మాస్టారి బోధామృతము" లో "కర్మ సుకౌశలము" మార్గముగా తెలుపుతారు. "కర్మ సుకౌశలము - భావ శుద్ధి" ఆధ్యాత్మిక మార్గములో నడిపించే బండికి రెండు చక్రాలుగా తెలుపుతారు.


**భావ శుద్ధి - కర్మ సుకౌశలము అంటే ఏమిటి, సాధించడం ఎలా ?** అనే ప్రశ్నకు సమాధానముగా ప్రతి పనికి (మానసిక, వాచిక, శారీరక కర్మకు) సద్గురుని తో లింక్ చేయటమే ! ఆ పని (అన్ని జీవుల రూపంలోని) సద్గురు సేవగా ఎలా చేయగలము, ఎలా వినియోగింప పడుతుంది అనే అవగాహన దృడం చేసుకుంటూ ఆ శ్రద్దతో ప్రతి పనిని క్షుణ్ణంగా, సద్గురుని మెప్పించే రీతి చేయటము, కర్మసుకౌశలము అనీ, ఆ అభ్యాసము నిరంతరము చేయాలి అని చెబుతారు. ఈ భావము పొడుగునా నిలవటమే, మరింత ప్రస్ఫుటం కావటమే భావశుద్ధి అని , ఇది సాధించుటకు "Live at the Present Moment", ప్రతిచిన్న విషయానికి గురువు మీదనే ఆధారపడు అని చెబుతారు. (భావ శుద్ధి) మనస్సు ను శుద్ధి చేసుకొనుటకు ప్రధమ మెట్టు రోజూ నిర్ణీత కాలాన్ని సద్గురు స్మరణ/సేవకు ఇవ్వటమని శ్రీ సార్ ప్రతి ఒక్కరికి చెప్పేవారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

[redacted] **మార్గము:** మన సమయాన్ని అంతటిని దైవము- ధర్మము- కర్తవ్యము గూర్చి మాట్లాడటము, ఆలోచించటము, ఆచరణకై వినియోగించాలని చెబుతారు. అలాకాక విమర్శ - ద్వంద్వముల లో గడిపితే "చిత్తము స్థూలము" అయ్యి ధర్మాచరణ, కర్తవ్య నిర్వహణ, నిరంతర స్మరణ తో కూడిన జీవనము, భావ స్థాయిలో అంగీకరించినా ఆచరణ అసాధ్యము అనిపిస్తుంది అని చెబుతారు. ఇట్టి నిరంతర ప్రయత్నముతో అంతఃకరణ (చిత్తము, మనస్సు/భావము, అహంకారము, ఆత్మ) శుద్ధి అలవారచుకోవాలనీ, అంతః శుద్ధి లేని బాహ్య శుద్ధి ఆధ్యాత్మిక మార్గ ఫలాలు అయిన "తృప్తి-శాంతి"లకు బదులు తద్విపర్యయములైన "మూఢత్వము - అహంకారములకు దారి తీస్తాయని శ్రీ మాష్టారు "సాయి ప్రభోధామృతము" లో చెబుతారు.

**కాలము-మనస్సు ఇచ్చి కర్మ సుకౌశాలము, సత్వ గుణము, గురు సేవ తో గడిపి అంతః శౌచాన్నీ, చిత్త శుద్ధిని సాధించిన వారి జీవనం ఎలా ఉంటుందో శ్రీ భరద్వాజ మాస్టారు, శ్రీ సుబ్బరామయ్య సార్ ఆచరణల లో చూడవచ్చు.**

- ఎందరు పొగిడినా, విమర్శించిన దానితో సంబంధం లేని నిర్మల జీవనం

- "Go ahead as your will says" అని శ్రీ సుధీంద్ర బాబు గారు సుబ్బరామయ్య సార్ కి ఇచ్చిన సందేశం. అంటే సార్ యొక్క జీవనం ఎంత పవిత్రమైనదిగా ఉన్నదో తెలుపుతుంది.
- మాష్టారుని విద్యానగర్ కాలేజి యాజమాన్యం వారు మీరు సాయిబాబా భక్తి, ఉద్యోగం రెండూ చేయలేరు అని అంటే అది మీరు నిర్ణయించలేరు సాయిబాబా ఒక్కరే నిర్ణయించ గలరు అని నిర్భయంగా చెప్పారు.

❖ పట్టుదల, కార్య దీక్ష

- మాష్టారి భల్లూకపు పట్టుదల (సార్ ను స్వామి వద్దకు పంపడం, సత్సంగం చేయించడం).
- శ్రీ సార్ జలగ స్వామి, మొండి ఎద్దుల సేద్యము మనతో చేయించడం. ఎందరినో వారం వారం/నెల నెల శ్రీ వెంకయ్య స్వామి వారి దర్శనానికి వచ్చేలా ప్రోత్సహించి, సహకరించి, స్వామి వారి వల్ల ఎన్నో అనుభవాలు, ఎంతో మేలు పొందేలా చేయటం. వారి జీవనములు స్వామి కృప కలిగే రీతి మలచేలా మార్పు తెచ్చి నడిపించటం.

❖ నిర్భయత్వం, నిశ్చలత్వం

- ➢ శ్రీ సార్ పూజ / కమిటీ వ్యవహారాలలో ధర్మబద్ధ ఆచరణ. సత్య సమ్మతమై కమిటి వారికి వ్యతిరేక మవవలసి వచ్చినా నిర్భయంగా ధర్మ మార్గాని ఆశ్రయించటం.
- ➢ మాష్టారిని పొగిడినా, విమర్శించినా సద్గురు సేవలో నిశ్చలత. శ్రీ మాస్టారి వల్ల ఎంతో మేలుపొంది, వారే దైవము అని కీర్తించిన వారు, కాలాంతరంలో వ్యక్తిగత అభిప్రాయ భేదాల వల్ల, పరిస్థితుల వల్ల శ్రీ మాస్టారికి వ్యతిరేకులైనా, శ్రీ మాస్టారు వారిపై ఎట్టి బేధ బేధ భావము వహించకపోవడం. కొందరు శ్రీ మాస్టారిపై ఎంతో వ్యతిరేకంగా కమాండో అనే పత్రికలో చిత్రీకరించి వ్రాసినా శ్రీ మాస్టారు వారి సమయము మనస్సు అట్టి వివాదాలలో గడపక సాయి సేవలో సర్వసమర్పణ చేయడము.

❖ వీరిని ద్వేషిస్తూ, కీడు  చేయాలని వచ్చిన వారి మనస్సులు కూడా మారి సత్సాంగత్యంలోకి రావటం:

- ➢ శ్రీ భరద్వాజ మాష్టార్ని చంపుదామని నెల రోజులు కత్తి పట్టుకొని వచ్చిన ధనుంజయ అనే వ్యక్తి, కాలాంతరం లో శ్రీ మాష్టారి ఓరిమి -

సద్గుణాలు తో మనసు మారి శ్రీ మాష్టారిని క్షమార్పణలు వెడితే "నీవేమి చేసావు ధనుంజయ ?" అంటారు.

- ఒంగోల్ press lo పనిచేసే అతను త్రాగుడుకు బానిసై ఉన్నా, మాస్టారుతో తన డబ్బులు తనకి ఇప్పించమని వాదనతోనే సంభాషించినా, ఆ ఒక్క సంభాషణతో మాస్టారు అతని మనసు పరివర్తన కలిగించారు. తరువాత త్రాగుడు మానివేయడమే కాక భక్తుడిగా మార్పు చెందడం.
- శ్రీ సార్ రామాలయం లో సత్సంగం మొదలు పెట్టాక, రామకృష్ణయ్య అనే అతను త్రాగి వచ్చి "ఎంత తినాలని వచ్చావు?" అని గొడవచేసే వాడు. శ్రీ సార్ గొడవకు బదులు ఓరిమి వహించి సాయి ప్రార్ధన చేయగా అతనిలోనే మార్పు కల్గి త్రాగుడు మాని వేయుటే కాక, వాళ్ళ అమ్మాయిని కూడా సత్సంగానికి పంపే వాడు. (Ref: గురుస్తుతి పుస్తకం).
- సార్ ను చంపుదామని గొలగమూడిలో కొందరు వస్తున్నారని శ్రీ సార్ కు చెప్పగా సార్ శ్రీ స్వామి సన్నిధిలో కాకున్నా ఎక్కడైనా చావవలసినదే కదా, అని శ్రీ స్వామికి సర్వస్వశరణాగతి చేయగా వారి మనసు మారి అట్టి ప్రయత్నాలు విరమిమ్ము కోవటం.

# భక్తుల అనుభవాలు

శ్రీ గురుభ్యోన్నమః



పై ఫోటోలో కనిపిస్తున్న వారు శ్రీ మాకాని వెంకట్రావు గారు. వీరు భగవాన్ శ్రీశ్రీశ్రీ వెంకయ్యస్వామి వారి చరిత్రలో అన్నదానం గురించి ఈ విధంగా చెప్పారు. "ఆకలిగొన్న వారికి అన్నం పెట్టాలయ్యా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి" అనే దానికి వివరణ ఇచ్చారు. అన్నము యొక్క రసము ప్రాణము. ప్రాణము యొక్క రసము మనస్సు. మనస్సు యొక్క రసము విజ్ఞానము. విజ్ఞానం యొక్క రసము ఆనందము. అన్నము ప్రాణమును నిలుపును. ప్రాణము మనస్సును కుదుట పరచును. కుదుట పడిన మనసు విజ్ఞానము ఆవరించుకొని ఆనందమయుడయిన జీవికి తన వలె బాధపడు

జీవులను ఆదుకొన వలెననియు సత్కర్మలు చేయవలెననియు అభిలాష గలుగును. ఈ విధంగా భావించిన శ్రీ మాకాని వెంకట్ రావు గారు ఆకలితో కనిపించిన ఎంతోమంది ఆకలి తీర్చిన మహానుభావుడు.

వారే స్వయంగా నాకు ఇలా చెప్పారు (మహేష్ అనంతపురం). శ్రీ మాకాని వెంకట్రావు గారు ఒకానొక రోజు రోడ్డు మీద నడుచుకుంటూ వెళుతుండగా అకారణంగా ఆగిపోయాడు. రోడ్డు పక్కన ఒక చెట్టు కింద ఒక వ్యక్తి కాళ్లు చాపుకుని తన తలను తన మోకాళ్ళ మీద ఉంచుకున్నాడు. ఆయనకు శక్తి లేక ఆ విధంగా మోకాళ్లపై తల వుంచి పడిపోయాడు. (అనగా యు ఆకారంలో). వెంటనే శ్రీవారి పాదరేణువుగారు ఆయన వద్దకు వెళ్ళి అయ్యా అని రెండు మూడు సార్లు పలకరించారు. అప్పుడు ఆ వ్యక్తి నిదానంగా తల పైకెత్తి చూశారు. ఎందుకలా పడిపోయి ఉన్నావని అడిగారు. అప్పుడు ఆ వ్యక్తి ఆకలి అన్నట్టు సైగ చేశారు. హోటల్ లో అన్నం తినిపిస్తాను రా అని పిలిచారు. ఆయన నిదానంగా పైకి లేచి తన కడుపు బిగించి కట్టుకున్న గుడ్డను తీసివేశారు. అది చాలా పొడుగ్గా ఉంది. ఎందుకయ్యా అలా కట్టుకున్నావు? అంటే “ఆకలి బాధ తట్టుకోలేక” అన్నాడు. శ్రీమాకాని వెంకట్రావు గారికి కళ్ళనీళ్ళు వచ్చాయి. వెంటనే హోటల్ కి తీసుకెళ్లాడు. ఈ

వ్యక్తి కుష్టి రోగి. ఆ హోటల్ యజమాని లోనికి రానివ్వలేదు. వెంటనే వెంకట్రావు గారు ఆ యజమానిని దండించి నీపై కేసు పెడతా! అని గద్దించగా వారు భయపడ్డారు. వీరికి అన్నం తినిపించారు. ఆ వ్యక్తి రెండు మూడు రోజులుగా అన్నము లేక బాధపడుతూ ఆకలికి చచ్చి పోయి మెతుకులు మింగుడుపడలేదు. ఆ దయనీయ స్థితిలో వెంకట్రావు గారు చాలా బాధపడ్డారు. ఆ వ్యక్తి కేవలం పెరుగన్నం మాత్రమే కొంచెం తిన్నారు. ఇక ఆ కూరలతో తినలేకున్నారు. వెంటనే ఇంకొక పెరుగు కప్పు తెమ్మన్నారు వెంకట్రావు గారు. ఐదు రూపాయలు అవుతుందని హోటల్ యజమాని అన్నారు. అలాగే అని పెరుగు చెప్పించారు. ఆ పెరుగతో మరికొంచెం తిన్నారు. ఆ వ్యక్తి కేవలం పిడికెడన్నం కూడా తినలేకపోయారు. ఆ వ్యక్తి దగ్గర ఒక బ్యాగ్ ఉంది. అందులో ఏముంది అయ్యా అని అడిగారు. ఆయన తీసి చూపించారు. అందులో మూడు విగ్రహాలు ఉన్నాయి. సీతారామలక్ష్మణులు అని నాకు స్వయంగా చెప్పారు.

ఇంకొక సన్నివేశం: ఈ సంఘటన 2007 మధ్య జరిగింది. నేను వెంకట్రావు గారి ఇంట్లో ఉన్నా. అది మధ్యాహ్న సమయం దాదాపు రెండు గంటలు

అప్పుడు మేమందరం భోం చేసాం. ఎక్కడి వాళ్ళు అక్కడ వెళ్లిపోయారు. నేను మాకాని వెంకట్రావు గారు ఇద్దరే ఉన్నాం. వారు మంచం మీద పడుకున్నారు, నేను కూర్చున్నాను. ఎందుకో నేను లేచి బయటకు వచ్చాను. మాకాని వారి ఇల్లు సందులో ఉన్నది. నేను రోడ్డు మీదకు చూశాను. ఒక వ్యక్తి చింపిన గుడ్డలు తన షర్టు మీద ప్యాంటు మీద ఎంగిలి ఉమ్ములు, మాసిన గడ్డం చాలా అసహ్యకరంగా కనిపిస్తున్నాడు. అప్పుడు నేను ఏమీ అంటూ సైగ చేశాను వారు అన్న మన్నట్టుగా సైగ చేశారు. నేను వెంటనే మాకాని వెంకట రావు గారిని స్వామి ఎవరో అన్నానికి వచ్చారు అన్నాను. వారు లేచి రమ్మను నాయనా. ఇంట్లో అన్నం ఉన్నది, అని నా చేత పెట్టించారు. వెంకట్రావు గారు నాయనా అక్కడనే నెయ్యి ఉన్నది, ఇటువైపు ఉప్పిడి కాయలున్నాయి, ఊరగాయ కూడా ఉన్నది, అక్కడున్న వడియాలు కూడా వెయ్యమన్నారు. అన్ని వేసి వడ్డించాను. ఆ వ్యక్తి తృప్తిగా భుజించారు. వారు వెళ్లేటప్పుడు శ్రీ మా కాని వెంకట్రావు గారు వారికి నమస్కారాలు అందించారు. ప్రతి ఒక్కరిలోనూ ఆ భగవంతుడు ఉన్నాడు అన్న ఎరుకతో చివరిదాకా జీవించారు. అంతటి గొప్ప మహానుభావుడు శ్రీవారి పాద రేణువు శ్రీ శ్రీ శ్రీ మాకాని వెంకట్రావు గారు. వారికి నా సహస్ర

శతకోటి వందనాలు! మనము అలా చేయొచ్చు. ప్రతిరోజూ ఏదో ఒక మనిషికి గాని, ఒక కుక్క గాని ఆకలి తీర్చినచో భగవాన్ శ్రీ శ్రీ శ్రీ వెంకయ్య స్వామి వారి దివ్య ఆశీస్సులు ఎల్లవేళల మనపై ఉంటాయి. “అన్ని జీవులలో వెంకయ్య స్వామి యండ్లయ్యా !“ అన్న స్వామి మాట మరువకుండటం కీలకం.

🙏🙏🙏

## సార్ సత్సంగం (ప్రసాద్ డైరీ)


**17-Nov-2003**

అన్నింటికీ ఒకటే మందు “**స్వామీ! మీరు సర్వ సమర్థులు. మేము పరమ గ్రుడ్డివాళ్ళము. కళ్ళున్నా కనలేని అంధులము. మాకు శ్రేయస్కరమని మీరు తలంచితే ఆ పని జరిగేటట్లు చేయండి. లేకుంటే మీ కొనగోటితో దాన్ని జరుగకుండా నివారించండి**” అని హృదయ పూర్వక ప్రార్థన చేస్తే ఇక మనం ఆలోచించవలసిన అవసరమే లేదు.


**నన్ను మనిషిగా పుట్టించావు. ఏమి చేయాలో తెలియదు. నా ద్వారా నీ సంకల్పమేమిటో నెరవేర్చుకో. నేను నీ సంకల్పాన్ని నెరవేర్చేటట్లు నన్ను అనుక్షణం నడిపించు.**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

29-Dec -2003

ఉదయం ఆరతి తర్వాత సత్సంగంలో మాట్లాడుతూ

- తిండి ఎక్కువ తింటే నిద్రపోవటం, కడుపులో నొప్పి ద్వారా శరీరానికి సరిపడని శక్తి పోవటం, కామపు ఆలోచనలు రావటం జరుగుతాయి.
- ఎక్కువ తినడం, నిద్ర పోవటం ఇలా జీవిస్తుంటే ఇచ్చిన సదవకాశాన్ని వినియోగించక బూడిదై రాలిపోతావు అని హెచ్చరించారు.
- పదిమందిలో పదకొండవ వాడివి కాకూడదయ్యా!

అభయం సత్వ సంశుద్ధి:

- స్వామికృప 1st ఎడిషన్ లో భక్తి గూర్చి వ్రాస్తూ విభూతి ధరించడం, కాషాయ రంగు వస్త్రాలు ధరించడం మాత్రమే కాదు. దైవీ సంపదని సాధించాలి అని వ్రాసారు. ఇది అర్థం కాక కొంతమంది (గొలగమూడిలోని వారు) సార్ ని బాగా బూతులు తింటారు. వీళ్ళతో గొడవ కెందుకులే అని నెక్స్ట్ ఎడిషన్ లో ఆ రెండు పేజీలు తీసేసారు.

- గురువు వద్దని చెప్పిన పనిని మనస్ఫూర్తిగా మనస్సులో నుండి తీసెయ్యాలి.
- రిజిస్ట్రేషన్ పేపర్స్ జిరాక్స్ తీసుకు రమ్మని చెప్పటం, మన ప్రయత్నం క్షుణ్ణంగా చెయ్యాలి. ఎందుకుంటే ప్రతి దానికి సాయిబాబానే దిగబడ నక్కరలేదు.
- నిర్భయంగా జీవించడం నేర్చుకోవాలి.
    - చావంటే భయం. సంఘంలో మన లెవెల్ ఏమవుతుందో అనే భయం వాటిని విడనాడాలి.
    - విధి ప్రకారం అంతా ముందే నిర్ణయమై ఉంది. కానీ వెంకయ్య స్వామి లాంటి వారు దాన్ని మార్చగలరు.
    - గురువు నేరుగా వెళ్ళమంటే నాగుపాము అక్కడ ఉంటే దాన్ని తొక్కి వెళ్లబడలేదు. కొంచెం ప్రక్కన జరిగి వెళ్ళవచ్చు.
- తిక్క స్వామి, ఎర్ర స్వామి కదా చెప్పారు
    - కుండలో కళ్ళు మాయమవటం
    - సారాయిలో పురుగులు పడటం
- ధ్యానం చేసుకోవాలని ఒకతను మాస్టార్ని అడగటం. మాస్టారు వద్దనడం. అతను కావాలని మొండికేయటం ఒకసారి ధ్యానంలో

మాస్టారు గారు నామావళికి తగ్గట్లు ఈల (whistle ) వేయటం. అతను కొన్ని గంటలు (2-3 హవర్స్ ) ధ్యానంలో ఉండిపోవటం. మాష్టారు అతన్ని ధ్యానం నుంచి బయటకు తీసుకు రావటం. తర్వాత ఒక రెండు రోజులు విరేచనాలు అయ్యి అతనికి ప్రాణం పోతుందనే భయం వేసింది. అతనికే అన్పించింది. ఏదన్నా కావాలని కోరే ముందర మనస్సు, శరీరానికి తగిన విధంగా తర్ఫీదు నివ్వాలి.

## శ్రీ సార్ లెటర్లు

**30-12-2003 న K. ప్రభాకర్ గారికి : శ్రీ స్వామి పూజ, సేవ, ఆహార నియమం, ప్రార్ధన, సాధన ఎలా చేయాలి ?**

గొలగమూడి

30-12-2003

పూజ్య గురుబంధువులైన K. ప్రభాకర్ గారికి మీ మిత్రుడు పెసల సుబ్బరామయ్య నమస్కారములు. మీరు వ్రాసిన లెటరు మరియు DD (550 రూ) అందినది. ఇక్కడ శ్రీ స్వామి వారి ఆశ్రమంలో ఆ డబ్బు ఇవ్వమన్నట్లు నాకు ఆ లెటరులో ధ్వనిస్తుంది. నేను వారికి డబ్బు పంపితే వారు నన్ను మరో విధంగా భావిస్తున్నారు. ఏమని - మీరు ఎంతో ఎక్కువగా పంపితే

అందులో నేను కొంత తీసుకొని కొంత వారికి ఇస్తున్నట్లు వారికి అనుమానం. ప్రతి ఆరాధన (ఆగష్టు 24) కు ఇక్కడ విపరీతమైన జనసమ్మర్ధం గనుక, ఇప్పుడు బయట 8, 10 చోట్ల అన్నదానాలు జరుగుతాయి. వాటిలో శ్రీ సాయి మాష్టర్ నిలయము కూడా ఒకటి. ఆగస్టు 24 ఆరాధన సమయంలో జరిగే అన్నదానానికి వాడితే సరిపోతుందని నా సలహా. అట్లా కాదు, శ్రీ స్వామి వారికే ఇవ్వాలంటే వేరే మరొకరి ద్వారా పంపి రసీదు పంపుతాను. Printed రసీదు మీకు పంపవచ్చా లేదా. భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి హ్యూమానిటేరియన్ mission అని తెలుగులో ఉంటుంది. ఇంగ్లీషులో ఉండదు. మీరు ఈ రెంటిలో ఎలా చెపితే అలా చేస్తాను. లెటర్ వ్రాయండి. ఇక మీ సందేహాలు:

1. **శ్రీ స్వామి వారిని ఎలా పూజించాలి తెలుప మన్నారు. నిజంగా వారు మన నుండి కోరేది - మన కాలము, మనస్సు మాత్రమేనని శ్రీ భరద్వాజ మాష్టారుగారు చెపుతారు.** మనస్సు ఆయనకిచ్చేందుకు పూజ, నామస్మరణ, స్తోత్రాలు ఒక రకమైన ఉపకరణాలు మాత్రమే. పూజ చేయ వీలుకానప్పుడు నీవున్న స్థలంలో కూర్చుని (స్నానం, ఉతికిన గుడ్డలు, దొడ్డికి పోయి రావడం లాంటివి లేకపోయినా ఏమీ బాధ లేదు) మనస్సు ఆ మహనీయుని నిర్గుణ రూపం మీద కానీ, సాకార రూపం మీద కానీ స్థిరంగా ఉంచి ఇష్టమైన

మంత్రాలు గానీ, శ్లోకాలు గానీ, స్తోత్రాలను కానీ చదువు కొనేది. పెద్దగా కానీ, మానసికంగా కానీ చదువుకోవడం ముఖ్యం. హారతి, నైవేద్యం వీలుంటే పెట్టేది. లేకుంటే మానసికంగా సమర్పించేది.

ఇది శ్రీ మాష్టారు నాకు నేర్పించిన, బోధించిన పద్ధతి. పటాలు పెట్టే వీలు లేకుంటే మానసికంగా చేయి. నిద్రలేచి pass కు వెళ్ళి వచ్చి ముఖం కడుక్కొని వచ్చి, నీవు పడుకున్న స్థలం లోనే చేయవచ్చు. పటాలు పెట్టి చేయనక్కరలేదు. స్నానాలు పూలు, కడ్డీలు దీపారాధన అక్కరలేదు. వీలుంటే చేస్తే సరి. లేకుంటే భగవంతుడు ఏమీ చిన్న చూపు చూడడు.

దానం, స్వధర్మో, నియమో యమశ్చ - శృతంచ శాస్త్రాని,

సద్ వ్రతాని సర్వే మనో నిగ్రహ లక్షణాంతాః ...

**దైవ ప్రీతి కొరకు చేయబడే సర్వపనుల ధ్యేయం ఒక్కటే. అది మనస్సును వారిపై నిలపడం. నిత్యం ఒకే టైంలో సాధ్యమయినంతసేపు మనసు వారిపై నుంచడం ప్రధానము.**

2. **మీరు చేసే పని సేవ చాలు. అసలు చేయవలసింది సత్యం, ధర్మం, సంపన్నత్వం (మంచి గుణాలు), సాధారణత్వం (అహంకరించకుండటం), సద్గురు సేవ. ఇవి నిత్య జీవితంలో ఆచరిస్తుంటే ఆపదలో పిలవక పోయినా వారు ఎంత దూరాన ఉన్నా రక్షిస్తారు.** యాంత్రికమైన పారాయణ కాక,

అందులో నుంచి మనమేమి నేర్చుకొని ఆచరించాలో, తీరిక వేళల్లో ఆలోచించండి. పారాయణలో ఇది చాలా ముఖ్యము. మనమేమి నేర్చుకోవలెనో ఒక నోట్సులో వ్రాయండి .

3. మితాహారం చెప్పారు కానీ non-vegetarian food తినకూడదని చెప్పబడలేదు. రుచిగా ఉందని ఎక్కువ తినరాదు. అయితే మితమేది? అనవచ్చు. అన్నం తినకముందు కంటే తినిన తరువాత చాలా active గా ఉండగలగాలి, పని చేయగలగాలి. భుక్తాయాసం, పడుకోవడం, నిద్ర ఉండరాదు. అదే మితమంటారు శ్రీ మాష్టారు.


4. భగవదారాధనలో privacy అక్కరలేదు. ఉంటే నిషేధం లేదు. చైతన్య రూపంలో ఉన్న పరమాత్మను నిరంతరము గుర్తిస్తుండడమే కావలసినది. “అందుగల డిందులేడని సందేహము వలదు” అన్నట్లు భగవంతుడు లేని తావు లేదు. లేని క్షణం లేదు. Scientific గా latest scientists ఏమి చెప్పారో, వాళ్ళు ఏమి పరిశోధించి కనుక్కోవాలో ‘ఏది నిజం’, ‘మతమెందుకు’ అనే శ్రీ మాష్టారి పుస్తకాలలో చదవండి. **భగవంతుడు ఇచ్చిన దానితో తృప్తి చెంది కృతజ్ఞులమై ఉండాలి కానీ ఏదీ కోరరాదు. ఆయనకై ఆయనే ప్రసాదిస్తే వద్దనము. ఇదంతా అజ్ఞానం వలన మనసు చేసే జగ్లరీ మాత్రమే.**



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

5. **ధ్యానమంటే కూర్చొని కళ్ళు మూసుకోవడమని భ్రమ పడకండి. కళ్ళు తెరుచుకుని అందరి నడుమ ఉండి చైతన్యం చేసే క్రీడ చూడడం అలవాటు చేయండి. అదే ధ్యానం.** మిగిలినదంతా గజస్నానం. ఏనుగు నదిలో శుభ్రంగా మునిగి గట్టుకు వచ్చి తన తొండముతో తన శరీరమంతా ఇసుక చల్లుకుంటుంది. అలాగే ధ్యానం చేసి బయటకు రాగానే రాగ ద్వేషాలు, ఆశ ఇంకెన్నో వాటికి మన మనసులో స్థానం రానీయకూడదు.

6. సత్సంగం ఇమ్మని సాయిని ప్రార్థించు. తప్పక సమకూరుస్తారు. తోట వేయాలంటే రైతు ఎంతో శ్రమ చేయాలి. అలాగే సత్సంగం దానంతట అది రాదు. ఒక్క స్నేహితునితో గానీ, ముసలి వారితో గానీ, పిల్లవానితో గానీ సాయిని గురించి రెండు కథలు చెప్పి పిడికెడు బొరుగులు పెడితే తెల్లవారినుండి సత్సంగమే. ఈ దేశంలో కుదరదు అనవద్దు. వాళ్ళ పద్ధతి ఏమిటో, అలాగే వాళ్ళు చెప్పేది శ్రద్ధగా విను. అప్పుడు మన పద్ధతుల గూర్చి చెప్పు. అదే సత్సంగం.

7. **సాధన అంటే పూజ, పారాయణ మాత్రమే కాదు. ఆచరణ ప్రధానం. మనం చేసే వృత్తి సాధన కావాలి. భగవంతుడు మనకా పని చేయమని నియమించాడు. సత్యం, ధర్మం తప్పకుండా భగవంతుని మెప్పించేటట్లు మన వృత్తి నిర్వహిస్తే అంతకంటే దైవారాధన అక్కరలేదు.** నేను టీచర్ గా ఉన్నాను. పిల్లలు, ఉపాధ్యాయులు, హెడ్మాష్టర్ అందరూ ఆ దైవం యొక్క

రూపాలే, గనుక మన వృత్తిలో మన ఆచరణ ద్వారా ఆ రూపాల లోని భగవంతుని సేవ చేయాలి. భగవంతుని మెప్పించాలి. కర్పూర హారతి, పూలమాలలతో, నైవేద్యాలతోనూ మాత్రమే తృప్తి చెందే రాజకీయ నాయకుడు కాదు దేవుడంటే.

8. సాయినాధుడు ఆదేశిస్తే తప్ప ఉద్యోగం వదిలితే కష్టాలు వస్తాయి. నీకేది మంచిదైతే దానినే నీచేత చేయిస్తాడు.

9. **వృత్తి ధర్మం, మిత్ర ధర్మం, సాటి మానవుల ఎడల మన ధర్మం సంతోషంగా పాటిస్తుంటే వారికి - శ్రీ సాయికి, శ్రీ మాస్టారికి ఆనందం కల్గించ గలుగుతాము.**

10. ఎవరే విధంగా ఆరాధించినా అంతా పరమాత్మకే చెందుతుంది. అరబ్ కంట్రీలో వారిలాగే మనం పాటిస్తే వైరుధ్యమే లేదు. వీలుంటే తమరు కూడా అర్థము తెలుసుకొని నమాజు చేయండి. తప్పులేదు.

Wish you a happy new year.

నమస్కారములతో

పెసల సుబ్బరామయ్య

**--------- సద్గురు దేవా శరణం శరణం ---------**

25-03-2000 న శ్రీమతి లక్ష్మక్క గారికి : మమ మాయా దురత్యయా (శ్రీ సార్ పరిప్రశ్న)

గొలగమూడి

25-03-2000

పూజ్య గురుబంధువులైన శ్రీమతి లక్ష్మక్క గారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు.

మీ లెటరు చూచి చాలా ఆనందమైనది. మీ లెటరుకు రిప్లై వ్రాయడం కూడా సత్సంగమే కదా! అందుకే ఆనందం. పిల్లలు కులాసానా! సార్ గారు ఎలా ఉన్నారు? మీ ఆరోగ్యం బాగుంది కదా? రాజు, నాగమణి, మిగిలిన వాళ్లందరినీ అడిగినట్లు చెప్పండి.


నాకు చాలా రోజులుగా “సదా సత్ స్వరూపం” స్తోత్రం చదివినప్పుడల్లా మనం వట్టి అబద్ధాలు స్తోత్రం చేస్తున్నాము అని ప్రతినిత్యం అనిపిస్తుంది.

ఎందుకంటే -


**“సాయి రూప ధర రాఘవోత్తమం – భక్త కామ విభుద ధృవం ప్రభూ;**
**మాయయోపహత చిత్త శుద్ధయే – చింతయామి అహర్నిశంముదా”.**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అన్నారు ఉపాసనీబాబా గారు. **అహర్నిశలూ నిన్ను చింతన చేస్తాను, మాయచేత హతమైన నా చిత్తమును శుద్ధిచేయుము అని ప్రార్ధిస్తున్నాము. మనము అహర్నిశలూ చేసేది నిజమేనా? వట్టి వట్టి ప్రార్ధనలా? మాయచేత ఆక్రమించబడి హతమైన మనస్సు నిరంతరము పరమాత్మను చింతిస్తుందా.** మనలను ఆక్రమించిన మాయ, మనలను అలా చింతింపనిస్తుందా అనేది నా సమస్య. మీకు తప్ప చాలా మందికి వ్రాశాను. ఎవ్వరూ చెప్పకపోతే ఇక లాభం లేదని శ్రీ మాష్టరు గారికే నమస్కరించి నా సందేహం తీర్చమని అడిగాను. మన మీద వారికెంత అనురాగమో చూడండి. అడిగిన వెంటనే జ్ఞానేశ్వరి భగవద్గీత చదవమన్నారు. భగవద్గీతలో కూడా ఇదే సమస్య ఉంది?

“మమ మాయా దురత్యయా, మామేవ యే ప్రపద్యంతే మాయా మేతాం తరంతితే”

నామాయ దాటశక్యము కానిది. కానీ నన్నొక్కడినే శరణు పొందినట్లయిన మాయను దాటగలవు. మాయకు లోనైన మనము భగవంతునికి అనన్య శరణాగతి చేయగలమా? ఆ మాయ మనలను అలా చేయనిస్తుందా?

జ్ఞానేశ్వరి భగవద్గీతలో ఈ ఒక్క శ్లోకానికి నాలుగు పేజీల వివరణ వ్రాశారు. అందులో 3 1/2 పేజీలు మాయ యొక్క స్వరూపము, దాని ప్రతాపము

వర్ణించారు. మిగిలిన అర పేజీలో కొత్త పేరాగ్రాపు మొదలు పెడుతూ - సద్గురువును ఆశ్రయించిన వారికి ఈ మాయ యొక్క బాధ లేదు అన్నారు శ్రీ జ్ఞానేశ్వరులు.

బాగానే ఉంది గాని సద్గురు యొక్క సమాగమము ఆశ్రయము పొందడం ఎలా? ఇది మరొక సమస్య.

నేను వెంటనే శ్రీ మాష్టారిని ప్రార్ధించకుండా రెండు మూడు రోజులు నా సొంత తెలివి మరియు ఇక్కడుండే మిత్రులను అడిగినా సరైన సమాధానం రాలేదు.

గీతలో 7 అధ్యాయము 28 శ్లోకం అనుకుంటాను...

ఏతాం త్వంత గతం పాపం - జనానాం పుణ్య కర్మణాం

తే ద్వంద్వ మోహ నిర్ముక్తాః - భజంతే మాం దృఢ వ్రతాః


ఈనాటి పుణ్యఫలము గతంలోని పాపఫలం కంటే ఎక్కువగా ఉంటే నన్ను దృఢవ్రతులై భజించగలరు. జ్ఞానేశ్వరి భగవద్గీతలో ఈ శ్లోకము నాకు బోధపడునట్లు వివరించలేదు. పుణ్యకర్మలు ఏమిటో చెప్పలేదు. మరలా గొడవే అయింది. ఇక వీలులేక శ్రీ మాష్టరు గారినే ప్రార్ధించాను. వెంటనే నా మనసులో అవధూతలీలలో ఒక చోట పుణ్యము అనే మాట శ్రీ మాష్టారు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

[redacted]

గారు వాడిన సన్నివేశం గుర్తుకు వచ్చింది. అది ఏమిటంటే - ఒక సేవకుడు శ్రీ స్వామి వారి కోరిక మేరకు, వారిని తన వీపు మీద ఎక్కించుకొని సిద్ధలయ్య కొండపైకి మోసుకుపోతాడు. అప్పుడు శ్రీ స్వామి వారు అంటారు "అయ్యా! మూరకు మూడు కోట్లు కట్టి రసీదు తీసుకుపోయ్యారయ్యా" అని. దీనికి మాష్టరు గారు వ్యాఖ్య వ్రాశారు - ఏమని?

ఆ సేవకుడు శ్రీ స్వామి వారిని మోసిన ప్రతి మూరెడు దూరానికి అనంతమైన పుణ్యం అతని పేర జమ వ్రాయబడింది అని అర్థం అని వ్రాశారు.

అంటే శ్రీ స్వామి వారికి సేవ చేస్తే అనంతమైన పుణ్యమన్నమాట. మరి ఇప్పుడు శ్రీ స్వామి వారు లేరు గదా? ఎవరిని సేవించి పుణ్యమార్జించాలి? అనేది నా సంశయము.

అందుకు శ్రీ మాష్టరు గారే నాకు తోచేటట్లు చేశారు. ఏమిటి? - "అన్ని జీవులలో వెంకయ్య ఉన్నాడని వ్రాసుకో" మన్నారు. ఇదే విధంగా శ్రీ సాయి చరిత్రలో కుక్కకి రొట్టె పెడితే నాకే పెట్టావు అన్నారు. పిల్లిని కొడితే నన్నే కొట్టావు అన్నారు. గనుక ఏ ప్రాణిని ఆదరించినా, నిరాదరణ చేసినా అది వారికే చెందుతుందని చెపుతున్నారు. గనుక ఏ ప్రాణికి హితము చేసినా లేక ఉపకారము చేసినా అది వారికే చెందుతుంది గనుక అది పుణ్యకర్మ అని

నాకు తోచింది. కానీ గ్రంథ మూలకంగా ఇవి పుణ్యకర్మలు అనే మాట నాకు దొరకలేదు.

పై వివరణంతా బాగుంది కానీ నా మనస్సు, గ్రంథము లో ఇవి పుణ్యకర్మలు అని ఎక్కడా చెప్పలేదు కదా. గీతలో చెప్పియున్నా నాకు ఫలానా చోట అని తెలియలేదు గదా అని మదన పడుతూనే ఉన్నాను.

22-03-2000 ఉదయం రేడియో తిప్పాను. సరిగ్గా సూక్తి ముక్తావళిలో వేమన పద్యం చదువుతూ దాని భావం చెపుతున్నారు. నాకు పద్యం వ్రాసేటంతగా గుర్తులేదు. భావం మాత్రం ఇది. “ఏ జీవికి ఉపకారం చేసినా అది పుణ్యము. ఏ జీవికి అపకారం చేసినా అది పాపమే” అని శ్రీ వేమన గారు చెప్పారు. శ్రీ మాష్టరు గారు మన భావాలను, సందేహాలనూ ఎంత గొప్పగా వింటున్నారో, ఎంత చక్కగా వెంటనే మన సందేహాలు తీరుస్తున్నారో చూడండి. ఈ సందేశాల సారాంశం ఒకటే గదా! మన సాధనంతా ఇతర జీవులకు ఉపకారం చేయడమే ధ్యేయంగా సాగితే సర్వం సమకూరుతుందని తేలింది.


మా మామగారు ఉన్నారు - ఆయన ఎవరినో దోవన పొయ్యేవాళ్ళను తీసుకు వచ్చి అన్నం పెట్టాలంటాడు. శ్రీ స్వామి వారు ఆకలై కొంగు పట్టిన


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి


వాడికి అన్నం పెట్టమన్నారు -అంటే మనలను అడగాలి. అంతేగానీ మనం అన్నం పెట్టాలని అతిధిని వెతుక్కోకూడదని అర్ధం. అలాగే ఇతర సహాయాలు కూడా. అందరిలో అంతర్యామిగా ఉన్న పరమాత్మను నిరంతరం గుర్తిస్తూ ధర్మం, సత్యం తప్పకుండా నడిపించమని హృదయపూర్వకంగా శ్రీ మాష్టారిని ప్రార్థిద్దాం.

నమస్తే


పెసల సుబ్బరామయ్య


*********** సద్గురు దేవా శరణం శరణం ***********

## మహాత్ముల వాక్యాలు










రమణుల మాటల్లో ఆధ్యాత్మిక సందేశాలు స్ఫురిస్తాయి. ఆయన చూపు చాలామందికి కొరుకుడు పడదు. అది ఎక్కడో సుదూరంగా ఉన్నవారిని చూస్తున్నట్టు ఉంటుంది. తమరెవర్ని చూస్తున్నారంటూ ఒక భక్తుడు అడిగిన ప్రశ్నకు... 'నన్ను నేను చూసుకుంటున్నాను. చూడటానికి, చూసుకోవడానికి నా కంటే నాణ్యమైన వస్తువు ఏముంటుంది?' అంటూ సమాధానం ఇచ్చారాయన.

ఓ భక్తురాలు తనతో విదేశాలకు రమ్మని కోరినప్పుడు, 'నేను స్థల కాలాలకు అతీతుణ్ణి. మీరింకా అరుణాచలంలోనే ఉన్నారు కానీ నేను దేశ దేశాలు చూసి వస్తున్నాను' అన్నారు.

ఒక భక్తుడు పండ్లు తెచ్చి తినమన్నపుడు 'ఆశ్రమంలో ఇన్ని వందల నోళ్లు ఉండగా వీటన్నిటినీ నా ఒక్క నోటితో తినాలా?' అన్నారు. అందరి ఆకలి తీరితే తన ఆకలి తీరినట్లేనన్న మర్మ సందేశాన్నిచ్చారు.

ఓ భక్తుడు రమణుల ఫొటో తీసి ఇచ్చారు. ఆయన దాన్ని ముందుకీ వెనక్కీ తిప్పి తిప్పి చూసి 'ఈ చిత్రంలో కనిపిస్తున్నది ఆత్మ గురించి తెలియని శరీరం. వెనుక తెల్లని ఖాళీ స్థలంలో శరీరాన్ని ఎరుగని ఆత్మ ఉంది. ఒకదాని వెనుక మరొకటి ఉన్నాయి. ముందు కళ్లు మూసుకుని చూస్తే తర్వాత కళ్లు

[redacted]

తెరిచి అసలు వస్తువైన ఆత్మను చూడొచ్చు. సాధన అంటే ఇదే' అంటూ విడమర్చి చెప్పారు. కళ్లు మూసుకుని చూడాల్సింది తమ అంతరంగంలోకి. అంటే ఆత్మ అన్వేషణ చేయాలని సందేశమిచ్చారు.

ఒకరు పుట్టినరోజు ప్రస్తావన తేగా 'ఆత్మను తెలుసుకున్న రోజే అసలైన పుట్టినరోజు' అన్నారాయన. ముక్తి-మోక్షాలకు రమణులు ఇచ్చిన నిర్వచనమూ విలక్షణమైందే. 'ఈ రెంటికీ అర్థం ఎక్కడో ఉన్న వేరే లోకాలకు వెళ్లిపోవడం కాదు, రెండింటిలోనూ అహాన్ని, భ్రాంతిని తొలగించుకోవడమే నిజమైన మోక్షమూ, ముక్తి. అలాంటివారు జీవించి ఉండగానే జీవన్ముక్తులు అవుతారు' అన్నారు.

🙏 ఓం శ్రీ రమణాయ నమః 🙏

**శ్రీ ఆది శంకరాచార్యుల వారి ప్రార్థన :**


శ్రీ ఆది శంకరాచార్యుల వారు, శిష్యులతో కాశి విశ్వేశ్వర ఆలయాన్ని దర్శించారు. గంగా నదిలో స్నానము చేసి, దర్శనానికి ఆలయము లోపలకి వెళ్లి, విశ్వేశరుని ఎదుట "నేను 3 దోషములు/పాపములను చేశాను. నన్ను క్షమించు" అని ప్రాధేయ పడ్డారు.
ఇది విన్న శిష్యులు "ఆచార్యులవారు, ఏమి పాపములు చేశారని ప్రాయశ్చిత్త పడుతున్నారు ?" అని అనుకున్నారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

[redacted]

ఒక శిష్యుడు, ఏమిటి ఆ పాపము నేను తెలుసుకోవాలి అని ఆచార్యుల వారిని అడిగాడు. దానికి శ్రీ ఆది శంకరాచార్య ఇలా సమాధానము చెప్పారు.

1. “నేను భగవంతుడిని సర్వాంతర్యామి, సర్వవ్యాపి అని వాక్కుతో స్తుతించాను. సృష్టి అంతా నిండి ఉన్న ఆ విశ్వేశ్వరుడిని చూడడానికి మటుకు కాశి నగరానికి వచ్చాను. అంటే మనసా వాచా కర్మణా నేను నమ్మిన సత్యాన్ని నిత్య జీవితంలో ఆచరించలేక పోయాను. అది నేను చేసిన మొదటి దోషం.

2. తైత్త్రియ ఉపనిషద్ లో “యతో వాచో నివర్తన్తే , అప్రాప్య మనసా సః ” భగవంతుడు మన బుద్ధికి ఆలోచనకి అందని వాడు” ఇది తెలిసి కూడా శ్రీ కాశి విశ్వనాధ అష్టకం వ్రాశాను. ఇది నేను చేసిన రెండవ తప్పు.

3. నిర్వాణ శతకం లో “న పుణ్యం న పాపం, న సౌఖ్యం న దుఃఖం. న మంత్రో న తీర్థం, న వేదా న యజ్ఞః అహం భోజనం, నైవ భోజ్యం న భోక్త. చిదానందరూపం శివోహం శివోహం“ అని వ్రాశాను.

అర్థము : నాకు పాప పుణ్యములు, సుఖ దుఃఖములు లేవు. మంత్ర జపములు తీర్థసేవలు , వేద యజ్ఞములు లేవు. భోజన పదార్థము,

[redacted]

భోజనము, భోక్త (భుజించెవాడు) నేను కాదు! నేను చిదానంద స్వరూపుడను, శివుడను, శివుడను!

ఇంత వ్రాసికుడా నేను తీర్థయాత్రలు చేస్తున్నాను అంటే నేను వ్రాసినవి, చెప్పినవి నేనే పాటించటంలేదు. అందుకనే నేను చేసిన ఈ మూడు తప్పులని మన్నించమని ,ఆ భగవంతుడిని క్షమాపణ కోరుకుంటున్నాను.

**నీతి :** మన ఆలోచన, తీరు, మాట అన్నీ ఒకే లాగా ఉండాలి అని శ్రీ ఆది శంకరాచార్యుల వారి కథ మనకి తెలియజేస్తోంది. బయట ప్రపంచం మన పని తీరుని మట్టుకే చూస్తుంది. భగవంతుడు మాత్రం మన పని వెనక సంకల్పాన్ని , ఉద్దేశాన్ని కూడా చూస్తాడు.

“మనస్ ఏకం , వచస్ ఏకం , కర్మణ్యేకం!” ఈ సూక్తి శ్రీ ఆదిశంకరాచార్యుల వంటి ఎందరో మహాత్ములు, స్వయంగా తమ జీవితంలో త్రికరణ శుద్ధితో, ఆచరించి మనకు చూపించిన యధార్థమైన మార్గము.

**-------- సద్గురు దేవా శరణం శరణం ---------**

🙏